

# 21వ మహా పాదయాత్రకు భక్తిశ్రద్ధలతో శుభారంభం

- ఎమ్మెల్యే గూడెం, నీలంమధు ముదిరాజ్ లు హాజరు
- సీసాల రాజు ఆధ్యాత్మిక నేతృత్వంలో ఎండీఆర్ ఫౌండేషన్ తరపున సన్మానం

**పటాన్ చెరు, జూలై 29 (సిరి న్యూస్):** పటాన్ చెరు కు చెందిన సీసాల రాజు తన 21 వ మహా పాద యాత్ర ను మహంకాళి ఆలయం నుంచి మంగళవారం ఉదయం ప్రారంభం చేశారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్ లు హాజరై ఈ యాత్ర కు సంఘీభావం ప్రకటించారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం బయలుదేరిన 21వ మహా పాదయాత్ర మంగళవారం ఉదయం భక్తి శ్రద్ధల మధ్య ప్రారంభమైంది. గత 20 సంవత్సరాలుగా ఆధ్యాత్మిక దీక్షతో ఈ పాదయాత్రను పర్యవేక్షిస్తున్న సీసాల రాజు చేస్తున్నారు. ఈసారి కూడా భక్త బృందానికి మార్గదర్శకుడిగా పయనమవుతున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఈ యాత్ర కేవలం నడక యాత్ర కాదన్నారు. ఇది భక్తి, నిబద్ధత, ఆత్మాన్వేషణకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. ఈ పవిత్ర మాసం పవిత్ర యాత్ర సందర్భంగా ఎం డి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి దేవేందర్ రాజు, కోఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ లు స్వయంగా హాజరై, సీసాల రాజుని అతని భక్త బృందాన్ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ యాత్ర నిర్విఘ్నంగా భక్తిశ్రద్ధలతో సాగాలని శ్రీవారిని ప్రార్థించారు.అనంతరం భక్తుల బృందం "హరిజపంతో" తిరుమల వైపు కాలి నడకన పయనమైంది. ఈ యాత్రలో కిష్టారెడ్డిపేట గ్రామానికి చెందిన భక్తుడు మాణిక్యం కూడా పాల్గొన్నారు. ఆయనను ప్రిథ్వీరాజ్ ప్రత్యేకంగా సత్కరించారు.vఈ 21వ మహా పాదయాత్ర ధర్మమార్గంలో, భక్తిసంభరాల మధ్య, స్వామివారి కృపతో విజయవంతంగా పూర్తికావాలని అక్కడికి హాజరైన పలువురు ప్రముఖులు ఆకాక్షించారు.



# అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు

- నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు, జూలై 29 (సిరి న్యూస్):** అర్హులైన వారందరికీ నూతన రేషన్ కార్డులు జారీ చేస్తామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల కు సంబంధించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని అన్నారు. ఈ రోజు నూతన కార్డు రాని వారికీ ఇంకో రోజు ఇస్తారన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ వ్యాప్తంగా 2096 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు మంచూరయ్యాయని తెలిపారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గం పరిధిలో ని వివిధ మండలాలుకు చెందిన నాయకులు, జిల్లా పౌర సరఫరా ల శాఖ అధికారిణి స్వరూప, పలువురు తహసీల్దార్ లు, ఎం పి డి ఓ లు పాల్గొన్నారు.

# పీఎంశ్రీ పథకం కింద ఉత్తమ స్కూల్‌గా ఎంపికైన తెల్లాపూర్ హైస్కూల్ ఎంపిక

- నూతన భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం
- వర్చువల్ గా పాల్గొన్న కేంద్ర విద్యా శాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్

**పటాన్ చెరు, జూలై 29 (సిరి న్యూస్):** పటాన్ చెరు నియోజకవర్గం లోని తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఎంశ్రీ పథకం ద్వారా ఉత్తమ పాఠశాలగా ఎన్నికైనందుకు చాలా సంతోషం గా ఉందని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం స్కూల్ లో జరిగిన విజయోత్సవ సభ లో అయన పాల్గొని కొత్త గా నిర్మించిన స్కూల్ బిల్డింగ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కేంద్ర విద్యా శాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ వర్చువల్ సిస్టమ్ లో పాల్గొన్నారు. శుభ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉత్తమ పిఎం శ్రీ పాఠశాలగా తెల్లాపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను ఎంపిక చేయడం గర్వంగా ఉందన్నారు. తెల్లాపూర్ ఉన్నత పాఠశాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ



సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల విద్య అధికారి పీపీ రాథోడ్, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, మల్లారెడ్డి, పాక్స్ చైర్మన్ బుచ్చిరెడ్డి, రాగం దేవేందర్ యాదవ్, హెడ్ మాస్టర్ భాస్కర్, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# 12వ వార్డులో కాలనీలోని రోడ్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 29 (సిరి న్యూస్) :** సంగారెడ్డి పట్టణంలోని 12వ వార్డులో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. 12వ వార్డు సమస్యలను మున్సిపల్ కమిషనర్ దృష్టికి పొన్న రాజేందర్ రెడ్డి తీసుకెళ్లగా మంగళవారం కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి వార్డులో పర్యటించారు. 12వ వార్డులోని ప్రగతి నగర్, ద్వారక నగర్ , బృందావనం కాలనీలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు.

కాలనీ లోని రోడ్లను పరిశీలించారు. బృందావనం కాలనీ నుంచి ద్రువ హాస్పిటల్ వరకు పెండింగ్ ఉన్న రోడ్డు పనులను టి యు ఎఫ్ ఐ డి సి నిధులు మంజూరు అయ్యాయని త్వరలో పనులు పూర్తి చేస్తామని కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రగతినగర్, ద్వారక నగర్ కాలనీ రోడ్లు గుంతల ఉండగా మాజీ కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి కమీషనర్ దృష్టికి తీసుకొచ్చారు... సానుకూలంగా స్పందించిన కమిషనర్ పట్టణానికి సంబంధించి మున్సిపల్ నుంచి 8 కోట్ల వరకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని... ఆనిధులు మజూరు కాగానే మొదటి ప్రాధాన్యతగా ఈ రోడ్డు మంజూరు చేస్తామని కమిషనర్ తెలిపారు. వార్డు ప్రజల సమస్యలను పొన్న రాజేందర్ రెడ్డి కమీషనర్ దృష్టికి తీసుకెళ్లి ... వార్డుకు కమిషనర్ ను తీసుకొచ్చి వార్డు రోడ్డు సమస్యలను వివరించినందుకు వార్డు ప్రజలు పొన్న రాజేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాలనీ పెద్దలు గోపాల్ రెడ్డి, దారం శ్రీనివాస్, వెంకట్ రావు, శేఖర్ ,కొండ స్వామి , సిద్దప్ప ప్రదీప్, సందీప్, దేవేందర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.